# శ్రీ శార్వరి నామ  ఉగాది  - మనోభావాలు



జగజ్జననీ లలితాంబికా !!

ఆ భండాసురుడు సర్వ లోకాలను నిర్వీర్యము చేస్తే ఈ కరోనాసురుడు యావత్తే మానవ ప్రపంచాన్ని స్తంభింపచేసాడు.

భగవతీ !!

ఆ భండాసుర వధ కోసము

చిదగ్ని కుండములోనుంచి ఆవిర్భవించావు.

ఈ కరోనాసురుని వధ కోసము మాకు నీ పాదాలపై గల భక్తి విశ్వాల నుంచి ఆవిర్భవించమ్మా!

ఆనాడు ఈనాడు ఏ నాటికైనా నీ చిరునవ్వుల  నుంచి వెలువడే అనంత సైన్యలే మాకు "శ్రీ" నామ రక్ష

నారాయణి !!

నీవు తప్ప  ఈ సమస్త సృష్టిలో ఇంకొక వస్తువు లేదు.

కారుణ్యముతో అమ్మపై లాలించి పాలించాలన్నా నీవే !

కరోనాపై కాఠిన్యముతో శిక్షించాలన్నా నీవే !

నీ సమస్త సృష్టి అంతా నీవు నియంత్రించిన నియమాలతో ధర్మాలతో నియంత్రణలో ఉన్నాయి.

ఒక్క మానవ జాతి మాత్రం ధర్మము  తప్పి , దైవము తప్పి , నియంత్రణ తప్పి ...

తనను ఆపే వాడు ఎవడు లేడనే స్వార్ధముతో అన్నిటిని గ్రహాలను సైతం విడిచి పెట్టక ప్రతి జీవిని సుఖం కోసం వాడుకుంటూ ప్రకృతిని శాసిస్తూ స్వార్ధంతో , వ్యాపార బుద్ధితో అసంతృప్తితో చెలరేగిపోతున్నాడు.

ఈశ్వరీ !!

తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే

సమస్తాన్ని కన్న తల్లివి.

అమ్మల కన్న అమ్మవి .,పెద్దమ్మవి .

పెద్దమనసుతో  క్షమించు.

కరోనా లో ఉన్న కాళీ శాంతించు.


మానవుల బుద్ధిని ప్రచోదనం చేయి . ప్రపంచ వ్యాప్తముగా సనాతన ధర్మానికి తిరిగి పట్టాభిషేకము చేయి.

అమ్మా శర్వాణీ!!

నీ ఈ అనుగ్రహం కొత్త యుగానికి నాంది కావాలి. అదే మాబతుకున ఉగాది కావాలి.

🌺🙏🌺

-Siri



That was the first lock down for 7 days and 7 nights, under Govardhanagiri hill...but all the gopakaantas, gopikalu surrender to  Krishnayya and believed him. they were happy chanting, singing, dancing, and did not  think about what would happen next... that is what is needed now for us in this corona viral atmosphere...😊🙏

-Anusha

అమ్మా లలితమ్మా యేమని పిలవను, నిన్ను యేమని కొలవను?
నాలో వున్న నువ్వు అందరిలో ఉన్నావని
నిజానికి ఈ జగమంతా నిండేవని
తెలిసినా ఎన్నో స్వార్ధాలు, నాది పరులది అనే తారతమ్యాలు

యేమని పిలవను, నిన్ను యేమని కొలవను?
భద్రాచలం వెళ్లి రామా అని ప్రార్థించనా?
తిరుపతి కేగి వెంకటేశ్వరా అని కీర్తించనా?

యేమని పిలవను, నిన్ను యేమని కొలవను?
శ్రీశైలం లో మల్లికార్జునుడని వేడుకోనా?
శ్రీకాళహస్తి దగ్గర వాయు లింగా అని పూజించనా?

యేమని పిలవను, నిన్ను యేమని కొలవను?
విజయవాడ కెళ్ళి కనకదుర్గా అని అర్చించనా?
కంచి కి పోయి కామాక్షి గా ధ్యానించనా?

ఇన్నాళ్లు చేసిన తప్పులని మన్నించి
ఈ నూతన సంవత్సరమున సర్వ వ్యాధులనించి రక్షించి
నా మనసంతా నీపై నిలిచేట్టు కరుణించే

అమ్మా లలితమ్మా యేమని పిలవను, నిన్ను యేమని కొలవను?

-Subramanyam Sripada

ఉగాదికి నాకు కవితలు రాలేదు కాని
కొన్ని కలతలు వచ్చాయి
కరొనా ,కాళ రాత్రిలా మన కలలని కాల రాసినా !!
మన గురువుల ఆశీశ్శులతో
మళ్ళీ ఈ ఉగాదితో ఉత్సాహ వసంతం మనలో ఊపిరి పోసుకుని జీవితాలు కళకళ
లాడాలని !!!
గురుదేవుల
పాదపద్మముల వద్ద
ప్రార్ధనా పూర్వకమైన పలవరింతలను
పారపోసుకుంటున్నా 🌺🙏🌺

-Rajeswari P

శ్రీ షణ్ముఖ గురవే నమః!
భక్త వరేణ్యులందరకూ నమస్కారం. శ్రీ శార్వరి నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు
అందిస్తూ, మస్తిష్కంలో మెరసిన మత్తకోకిల
మానవాళికిసౌఖ్యమందగ  మచ్చరమ్ములు దీరగన్
వానలారులు పుష్కలమ్ముగ పాడిపంటలు నింపగన్
నేనునాదను స్వార్ధమెల్లరు నిశ్చయమ్ముగవీడగన్
బాణజిత్తుకు భక్తి మ్రొక్కుచు స్వాగతింతుము శార్వరిన్!
బాణజిత్తు- విష్ణువు
అందరకూ అఖండమైన శాంతి, సౌభాగ్య, ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఆ విష్ణు దేవుని
ఆశీర్వాదం వలన కలగాలని ఆకాంక్షిస్తూ
"లోకాస్సమస్తాస్సుఖినోభవన్తు"
ఓం సర్వే భవంతు సుఖిన: సర్వేస్సంతు నిరామయా:

సర్వే భద్రాణి పశ్యంతు , మాకశ్చిదుఃఖ: మాప్నుయాత్
కాలే వర్షతు పర్జన్యః, పృథివీ సస్యశాలినీ, దేశోయం క్షోభరహితం, బ్రాహ్మణాస్సంతు నిర్భయాః"
ఓం శాంతిః శాంతిః శాంతిః

-Divakar Jammalamadaka

అమ్మా శివాని,
మునుపు  ఏ పాపం చేశానని నాకు ని గురించి తెలుసుకొనే  అవకాశం రాలేదు?
ఇప్పుడు  ఏపుణ్యం చేశానని ని గురించి వినే భాగ్యం లభించింది?
నాకు తెలుసమ్మా ఇది కేవలం నీ దయ తప్ప వేరే కాదు లేనిచో కామ, క్రోధ, స్వార్థాలతో నిండిపోయి, అల్పులము, అథములము  అయిన మాకు ఎవరు ఉంటారమ్మ అండగా
అమ్మా భవాని, నీ  అపారమైన కరుణ ను అర్థం చేసుకోలేక రోజు రోజుకు స్వార్థపరుడై, స్ృష్టి, స్థితి, లయ తనే శాసించగలడని విర్రవీగుతున్నాడు మానవుడు అమ్మల గన్న అమ్మవు, జగన్మాతవు  అయిన ఈశ్వరీ, అదుపు తప్పిన నీ బిడ్డలను పాలించడానికి కరోనా రూపం లో ఆగ్రహించావా తల్లీ!!
కయ్యానికైనా వియ్యానికైనా సమ ఉజ్జీలు ఉండాలి  అన్నట్టూ, మేమైనా నీకు సమం కాగలమా శక్తిమయీ!!
బిడ్డలను  అదుపులో పెట్టడానికి తల్లి కోపగించినట్లు, ఈ భూమండలంలో ఒక్క మానవుడుకే కాదు చరాచరజీవులకు జీవించే హక్కు ఉంది అని తెలియచేయడానికేనా కరోనా రూపం లో ఆగ్రహించావే తప్ప ఇది నిజంగా నికు మాపై కోపం కాదు  అని మాకు తెలుసు, సర్వేశ్వరీ!!
అయితే అమ్మా ఇన్ని తెలిసినా, నీ ఈ చిన్న కోపాన్ని కూడా తట్టుకొనే శక్తి మాకు లేదు దయామయీ!!
నీబిడ్డల మైన మాకు వివేచన, విచక్షణ కలిగించి, ఈ కరోనా మహామ్మారి నుండి కపాడు కరుణామయీ!!

మాలో నిండి పోయిన కరోనా కంటే భయంకరమైన మనో వ్యాధుల నుండి మమ్మల్ని విడుదల చేయి మనోరమా!!

ఈజన్మలో ఒక్కసారి అంటే ఒక్కసారి యైనా ఒక్క క్షణమైనా త్రికరణ శద్ధితో నీ మీద మనసు నిలిపే శక్తి నివ్వు మనోన్మనీ!!

మోక్షము ప్రసాదించమని అని అడిగే అర్హత కానీ అత్యాశ కాని మాకు లేవు.

కానీ, మాలో కరుడు కట్టిన కామ, క్రోధ, స్వార్థాలను నిశేషంగా నిర్మూలించి,

శార్వరీ నూతన సంవత్సారానికి నాంది పలికేలా మాలో ఉత్సాహాన్ని నింపి నిరంతరం నీ ధ్యానం మరవకుండా ధర్మబద్ధంగా జీవించే అవకాశం మాకు

కలిగించి మమ్మల్ని ఆశిర్వదించు శర్వాణి , జగజ్జననీ!!🙏🙏

-Mallika Nandikotkur

GoodBye Corona!

Why “fear” the virus corona when we are wrapped in the “Corona” (karuna) of our Gurus, Gods and Goddesses!

There has been an uproar and chaos in our communities due to the recent corona virus pandemic.

There is no vaccine for prevention(yet)

The symptoms are just like when we have the common cold, namely, cough, sneezing, feverishness!

So it can masquerade as the common cold!

It does not reveal any signs or symptoms that makes it stand apart!

As the old adage says “Cleanliness is next to Godliness”!

All we have to do is practice cleanliness and make it a habit!

Cover our cough.

Wash hands with soap and water for at least 20 seconds.

Clean counter tops, bathrooms, doorknobs, any and each surface that we touch.

Avoid touching our face, nose frequently after washing hands.

Keeping distance when taking care of the "sick"! ( at least six feet)

Avoiding large gatherings.

Avoiding too many people coming in and out of our homes.

Use social media (Skype, Face time etc) to access classes (schools, music lessons, art, dance lessons etc).

Eat well.

Stay hydrated.

Last but not the least pray for global health!

Spread awareness.

In this context it is indeed very reassuring to note that the values of daily living practiced by "**sanatana dharma**", what is known as Hinduism, stood the test of time.

How?

Let us start with just the way we greet!

No handshakes!

No sharing of "germs"! Yet respecting and acknowledging each others presence. A simple "Namaste"!🙏

That takes care of a great part of day to day activity!

It is these situations that make us realize how often we touch each other even though we really do not have to!!

Cleanliness with respect to washing hands, surfaces at home, washing feet and hands after answering nature's calls etc. In fact all that is being encouraged to practice in order to restrain the spread of the  virus seems to be coming straight out of our scriptures!!

The roots never change!

Practice patters do.

So let us all go back to our roots and stick to the practices mentioned in our scriptures!

We will be safe!

The world will be a safer place!

Maybe it is just to bring this awakening that Mother Nature is sending a message via Corona!

But HER corona will keep us safe and sound!

Jai Maa Durge!

-Sai Varanasi

gurujnanam.org